

సీడ్ డ్రిల్ మిషన్‌కు గడ్డపార కట్టి తెరచాల్లు పూడుస్తున్న రైతులు

# ఐడియా అదిరింది..

రైతులు సోయాబిన్ విత్తనాలు వేశాక తెరచాల్లను గుంటుకుల సహాయంతో పూడుస్తారు. కొంత మంది రైతులకు ఒకే జత ఎడ్లు ఉండడంతో సోయా విత్తనాలు వేసి తెరచాల్లను పూడ్చడం అదే రోజు సాధ్య పడదు. బోథ్ మండలం ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన ఓ రైతు సీడ్ డ్రిల్ మిషన్ సహాయంతో తన పొలంలో సోయాబిన్ విత్తనాలు వేశారు. అదే మిషన్‌కు వెనకల తాళ్ల సహాయంతో గడ్డ పారకట్టి తెరచాల్లు పూడ్చేవిధంగా ఏర్పాట్లు చేశారు. మరో జత ఎడ్లు అవసరం లేకుండా గుంటుక లేకున్న తెరచాల్లను ఒకే అర్కతో పూడ్చారు. ఆ చిత్రమే ఇది.

-బోథ్, జూన్ 23



బోథ్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయ భవనం



తహసీల్ కార్యాలయ భవనం

# ఈ భవనాలను పట్టించుకోరా..?

బోథ్, జూన్ 23 : బోథ్‌లోని తహసీల్ కార్యాలయ భవనం, సబ్ ట్రెజరీ కార్యాలయ భవనం, గ్రామీణ నీటి సరఫరా శాఖ సబ్ డివిజన్ కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. సబ్ ట్రెజరీ కార్యాలయ భవనం స్లాబ్ కూలిపోవడంతో ప్రస్తుతం మార్కెట్ కమిటీ ఆవరణలోని ఓ భవనంలో కార్యాలయ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యకలాపాలను ఆదిలాబాద్‌లోని సబ్ డివిజన్ కార్యాలయం నుంచే నడిపిస్తున్నారు. తహసీల్ కార్యాలయ భవనం వర్షం కురిసిన సమయంలో ఉరుస్తున్నది. స్లాబ్, గోడల వెంట నీటిదారలు పడుతున్నాయి. రికార్డులు తడిసిపోతున్నాయి. పక్కన నిర్మించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తహసీల్దార్‌తో పాటు కొంత మంది సిబ్బంది కూర్చుండి విధులు పూర్తి చేస్తున్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కల్పించుకొని అవసరమైన నిధులు కేటాయించి కొత్త భవనాలు నిర్మించి కార్యకలాపాలకు ఆటంకం కలుగకుండా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



స్లాబ్ కూలిపోయిన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనం

## అడెల్లి ఆలయంలో సీనియర్ జడ్జి పూజలు



అడెల్లి ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి రాధిక

సారంగాపూర్, జూన్ 23 : సారంగాపూర్ మండలం శ్రీ ఆడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి రాధిక దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఇక్కడ ఆలయ సీనియర్ అసిస్టెంట్ సముద్రాల రమణారావు ఉన్నారు.

### మాజీ మంత్రి పూజలు...

శ్రీ ఆడెల్లి మహా పోచమ్మ ఆలయంలో మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ హారతిని అందించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, నాయకులు మాధవరావు, ఉట్ల రాజేశ్వర్, రాజేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు ఉన్నారు.

## ఘనంగా భీమన్న దేవుని పండుగ



తాంసి: పూజలు చేస్తున్న ముదిరాజ్ కులస్తులు

తాంసి, జూన్ 23 : మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు ఆదివారం భీమన్న దేవుని పండుగను ఘనంగా నిర్వహించారు. భీమన్న దేవుడికి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. పంటలు బాగా పండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుగ్గిళ్ల పొచ్చన్న, బీసీ యువజన విభాగం మండలాధ్యక్షుడు దారవేణి రాఘవేంద్ర, సంఘం నాయకులు స్వామి, రమాకాంత్, సాయి, శ్రీకాంత్, నవీన్, రాకేశ్, శివాజీ, అశోక్, వెంకట్ పాల్గొన్నారు.

భైంసాటౌన్, జూన్ 23 : మండలంలోని దేగాం గ్రామంలో భీమన్న దేవుని పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ భీమన్న ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలి

బోథ్, జూన్ 23 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతు భరోసా రూ.15 వేలు కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు, చేయూత నెలవారి పింఛన్ రూ.4 వేలు, యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యార్థి భరోసా కార్డు హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టడం హర్షణీయం

ఎదులాపురం, జూన్ 23 : ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతుల ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి చేపట్టడం హర్షణీయమని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నూర్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాశ్, సభ్యులు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరు

భైంసా, జూన్ 23 : భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం పీఎం ఉషా పథకం కింద రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసిందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గదుల నిర్మాణానికి, మరమ్మతులకు రూ.3 కోట్ల 97 లక్షలు, మిగతా నిధులు సౌకర్యాల కల్పన కోసం మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.

## బోయ సంఘ భవన నిర్మాణానికి ..

కుంటాల, జూన్ 23 : ఓలా గ్రామంలో బోయ సంఘ భవన నిర్మాణానికి రూ. 2.50 లక్షలు మంజూరైనట్లు జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కాపీని ఆదివారం సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు హైమద్ పాషా, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నర్సింహస్వామి కల్యాణం

దస్తురాబాద్, జూన్ 23 : రేవోజిపేట గ్రామంలో అర్చకుడు ఒద్దిపర్తి వంశీకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. అంతకుముందు 41 రోజులు హోమాన్ని నిర్వహించారు. లోక కల్యాణార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అర్చకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పీచరలో వనభోజనాలు

లక్ష్మణచాంద, జూన్ 23: మండలంలోని పీచర గ్రామంలో ఆదివారం సామూహిక వనభోజనాలు నిర్వహించారు. గ్రామంలోని దేవతలకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సామూహిక వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాగునీటిపై అవగాహన



బావి నీరును పరీక్షిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్

జైనథ్(బేల), జూన్ 23 : బేల మండలం సదల్‌పూర్ గ్రామాన్ని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్ మాట్లాడుతూ వానకాలంలో ఓపెన్ బావి నీరు తాగడంతో అనారోగ్యం బారిన పడతారని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు తాగే నాలుగు రకాల తాగునీటి వనరులను టీడీఎస్ మీటర్ ద్వారా టెస్ట్ చేశామని తెలిపారు. శుద్ధ జలం తాగాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, ఉపాధ్యక్షుడు బోయర్ నరేందర్, కోశాధికారి గణపతివార్ వెంకటరాజు, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, గ్రామస్తులు శ్యాంరావ్ పటేల్, గ్రామ పెద్దలు మధు, సంజయ్, భీంరావ్ పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

ఎదులాపురం, జూన్ 23 : ప్రస్తుత కాలంలో మహిళలు, బాలికలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో బాలికలు తమ అత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని రవి కుమార్ అన్నారు. ఆదిలాబాద్‌లో సాహ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టింగ్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని రవికుమార్ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు అందించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పాల్, షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నడిమెల హరిచరణ్, సాహ తైక్వాండో క్లబ్ మాస్టర్ వీరేశ్, సభ్యులు శృతి, మాధురి, రాథోడ్ వనిత, శివప్రసాద్ పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో జిల్లా న్యాయమూర్తి పూజలు



పూజలు చేస్తున్న జిల్లా న్యాయమూర్తి దంపతులు

జైనథ్, జూన్ 23 : జైనథ్‌లోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఆదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి కే ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు దీరజ్‌ను ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ సాయికిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు



కుంటాల: 2008-09 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

కుంటాల, జూన్ 23 : కుంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93, 2008-09 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పాఠశాల క్లాస్‌రూమ్‌లు, ఆవరణలో ఫొటోలు దిగి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

కడెం, జూన్ 23 : కడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. పాఠశాలలో గత స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు కట్టా రాజమౌళి, వెంకటరమణ, శ్రీనివాస్, మన్మథ్‌రెడ్డి, నగేశ్‌ను సన్మానించారు.



కుంటాల: 1992-93 బ్యాచ్



కడెం జడ్పీ ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్

## మహాధర్నాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు జంగాల పోచ్చన్న

తలమడుగు, జూన్ 23 : రాష్ట్ర తుడుందెబ్బ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీన ఉట్నూర్ ఐటీడీఏ ఎదుట ఆదివాసుల హక్కుల సాధన కోసం ధర్నా నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు జంగాల పోచ్చన్న తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసులకు న్యాయం చేయాలని, ఏజెన్సీకి స్పెషల్ డీఎస్సీ ఆదివాసీ నిరుద్యోగుల చేతనే భర్తీ చేయాలన్నారు. ఈ ధర్నాలో ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆదిలాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్, వైస్ ఎంపీపీ సిద్ధం రాము, భుజంగరావ్, ఈశ్వర్, అశోక్ పాల్గొన్నారు.

## జోరుగా వర్షం



ఆదిలాబాద్‌లో కురుస్తున్న వర్షం

ఎదులాపురం, జూన్ 23 : ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి మోస్తరు వర్షం కురిసింది. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అప్రమత్తత ప్రకటించింది. కురుస్తున్న వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. లోతట్టు కాలనీల్లోకి వరద నీరు చేకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళి




భైంసా: నివాళులర్పిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, నాయకులు

భైంసా, జూన్ 23 : దేశమంతా ఒకే చట్టం ఒకే ఎజెండా ఉండాలని పోరాడిన మహాయోధుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సాయినాథ్, బీజేపీ భైంసా పట్టణ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్, బాసర జడ్పీటీసీ వసంతారమేశ్, రాష్ట్ర నాయకుడు బాజీరావు పటేల్, కౌన్సిలర్లు రావుల పోశెట్టి, గౌతమ్ పింగ్లే, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట లింగురాం, మాజీ సర్పంచ్ రాకేశ్, నాయకులు పాల్గొన్నారు.

జైనథ్(బేల), జూన్ 23 : దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ మండలాధ్యక్షుడు దత్తా నిక్కం అన్నారు. బేలలోని బీజేపీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తా నిక్కం మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, నవీన్, జీవన్, తరుణ్ పాల్గొన్నారు.

ఎదులాపురం, జూన్ 23 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ వర్ధంతిని పురస్కరించుకొని బలిదాన్ దివస్ నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలామున్న, వేణుగోపాల్, ఆదినాథ్ పాల్గొన్నారు.



ఎదులాపురం : నివాళులర్పిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు



మురుగు నీటిలో సిబ్బందితో ఆయిల్‌బాల్స్ వేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్

ఎదులాపురం, జూన్ 23 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని సంజయ్‌నగర్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌తో కలిసి పర్యటించారు. నీరు నిల్వ ఉన్న చోట అయిల్‌బాల్స్‌ను సిబ్బందితో వేయించారు. దోమలు వృద్ధి చెందకుండా దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న మున్సిపల్ సిబ్బందికి సమచారం ఇవ్వాలన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, జూన్ 23 : దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు నగేశ్ పేర్కొన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరిపాబేగం, ఉపాధ్యక్షుడు వజ్జల పోచన్న, జిల్లా సెక్రటరీ పోచన్న, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మెస్రం నగేశ్

# పెన్‌గంగ నదికి పూజలు

జైనథ్, జూన్ 23 : మండల సరిహద్దులోని పెన్‌గంగ నది వద్ద కూర గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. అనంతరం గ్రామంలోని భీమన్న దేవుడికి నైవేద్యం సమర్పించి ప్రజలు పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని మేకలు, కోళ్లు బలి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన ఆడె గజేందర్



సీఎంను సన్మానిస్తున్న ఆడె గజేందర్

బోథ్, జూన్ 23 : హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మంత్రి సీతక్క, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశ్ ఆధ్వర్యంలో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానంచారు. నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని అటవీ భూముల సమస్య, కుప్టి ప్రాజెక్టు ఇతర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి త్వరలో నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మందపల్లిలో దాటుడు పండుగ

పెంబి, జూన్ 23 : మందపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దాటుడు పండుగను ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, అంటు వ్యాధులు ప్రబలకూడదని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు భీమన్న, గ్రామస్తులు దుబ్బన్న, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

లక్ష్మణచాంద/భైంసా/తాంసి, జూన్ 23 : రాష్ట్ర రైతాంగానికి రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వ నిర్ణయంతో ఆదివారం లక్ష్మణచాంద, భైంసాలో కాంగ్రెస్ నాయకులు, భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామస్తులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మణచాంద మండల ఇన్‌చార్జి ఒడ్నాల రాజేశ్వర్, భైంసా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ శంకర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్

నిర్మల్ అర్బన్, జూన్ 23 : నిర్మల్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఐజాజ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారన్న కారణంగా విచారణ చేపట్టి అధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పండితులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

భైంసా, జూన్ 23 : భైంసాలో పదోన్నతి పొందిన పలువురు భాషా పండితులను ఆదివారం ప్రధానోపాధ్యాయులు పద్మాకర్, ప్రజ్యోత్ కుమార్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో భూషణ్, ప్రకాశ్, ముజిగే రవి, రమేశ్, సుభాష్, సంజు పాల్గొన్నారు.